జడ్పీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జడ్పీ చైర్మన్ విఠల్‌రావు

కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ గౌతమీ సుమన్

నందిపేట్ ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సంతోష్‌రెడ్డి

మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మాస్త ప్రభాకర్

ఘనంగా 'దశాబ్ది' వేడుకలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూన్2: జిల్లాలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకొన్నారు.

డిచ్‌పల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న నగర మేయర్ నీతూ కిరణ్

ఆర్మూర్ ఆర్టీసీ డిపో ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న రీజినల్ మేనేజర్ పద్మజ

నవీపేటలో తెలంగాణ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు..

ఎడపల్లిలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ శ్రీనివాస్, సిబ్బంది

వేల్పూర్‌లో జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్‌లో ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోధన్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ తూము పద్మావతీ శరత్‌రెడ్డి

భీమ్‌గల్‌లో జాతీయజెండాను ఎగురవేస్తున్న వైస్‌చైర్మన్ గున్నాల బాల భగత్

మోర్తాడ్ పీఏసీఎస్ వద్ద నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో చైర్మన్, నాయకులు

డిచ్‌పల్లిలోని పోలీస్ బెటాలియన్‌లో ..

చాంద్రాయన్‌పల్లిలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఎగరవేస్తున్న వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి

ఆలూర్‌లో..

చందూర్ విండో ఆవరణలో జెండా వందనం చేస్తున్న చైర్మన్, సిబ్బంది

నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మోస్రా రైతు వేదిక వద్ద ఆవిర్భావ వేడుకలు..

కోటగిరి తహసీల్‌లో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, సిబ్బంది

ధర్పల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండావిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ నల్ల సారిక, అధికారులు

రుద్రూర్‌లో జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు..

నిజామాబాద్ రూరల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తెలంగాణ యూనివర్సిటీలో ..

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, KUMMARI RAVINDHER S/o.KUMMARI RAJANNA H.No.3-23, Komanpally, Armoor, Nizamabad Now Changed my name as EGUDU RAJENDHAR
NTZ-324881

WANTED

త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నగరంలో కత్తిపోట్ల కలకలం

వినాయక్‌నగర్, జూన్ 2: నగరంలో శుక్ర, శనివారాల్లో కత్తిపోట్ల కలకలం రేగింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఒకచోట కుటుంబ కలహాలు, మరోచోట పాత కక్షల నేపథ్యంలో కత్తితో దాడిచేసిన ఘటనలు వెలుగుచూశాయి. హైమద్‌పుర కాలనీలో సోహెల్ అనే వ్యక్తిపై ఆయన భార్య తరపు బంధువులు కత్తితో దాడిచేశారు. ఈ దాడిలో సోహెల్‌తోపాటు అతడి సోదరుడికి సైతం గాయాలయ్యాయి. బాధితుల్లో ఒకరు ప్రత్యర్థులపై దాడికి పాల్పడగా ఎండీ రెహమాన్ అనే మరో వ్యక్తికి గాయాలయ్యాయి. దాడుల్లో గాయపడిన వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. రెండు కుటుంబాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో చేరుకొన్నారు. దవాఖాన వద్ద ఒకరికొకరు వాగ్వాదానికి దిగడంతో వన్ టౌన్ పోలీసులు చేరుకొని వారిని చెదరగొట్టారు.

ఆరోటౌన్ పరిధిలో..

స్థానిక ధర్మపురి హిల్స్ ప్రాంతంలోని డెయిరీ ఫారం వద్ద పాత కక్షల నేపథ్యంలో అద్నాన్ సమీర్, రెహన్ మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో జరిగిన దాడిలో అద్నాన్ చేతికి గాయాలయ్యాయి. దీంతో సదరు యువకుడిని చికిత్స నిమిత్తం ప్రైవేటు దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆరో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో ఆదివారం నిర్వహించిన దక్షిణ రాష్ట్రాల మహాసభలో ఇందూరుకు చెందిన వైద్యుడు విశాల్ పాల్గొన్నారు. సోమటోఫర్మ్ డిజార్డర్‌తో బాధపడుతున్న రోగులకు నూతన వైద్య చికిత్సల గురించి చర్చించారు. –ఖలీల్‌వాడి, జూన్ 2

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న శంకర్‌భవన్ పాఠశాల పూర్వ విద్యార్థులు

నవీపేట/ ఖలీల్‌వాడి, జూన్ 2: జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారు. నవీపేటలో శ్రీ మాధవ విద్యానికేతన్ పాఠశాలలో 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం పొతంగల్ శివారులోని ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వశాంతి విద్యార్థులు (2002-03 బ్యాచ్) ఓ హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోగా.. విద్యాసంస్థల అధినేత్రి రోజారాణి హాజరయ్యారు. జిల్లాకేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాల పూర్వ విద్యార్థులు (1990-91) ఓ కల్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు.

తెలంగాణ ఉద్యమకారుడికి సన్మానం

తెలంగాణ ఉద్యమకారుడు సత్యనారాయణను సన్మానిస్తున్న గ్రామస్తులు

మోర్తాడ్, జూన్2: కమ్మర్‌పల్లి మండలంలోని హాసాకొత్తూర్ గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. అప్పుడు జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంధ్రయ్య, చిటికేసి గంగాధర్, రవతి గంగాధర్, ప్రవీణ్, లింగారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

రెంజల్, జూన్ 2: మండలంలోని పేపర్‌మిల్ గ్రామంలో ఇసుక లోడ్‌తో ఉన్న టిప్పర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సాయన్న ఆదివారం తెలిపారు. పేపర్‌మిల్ సమీపంలోని పసుపు వాగు నుంచి అర్ధరాత్రి సమయంలో అక్రమంగా పదుల సంఖ్యలో ఇసుక టిప్పర్లు నడుస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్సై ఎవరికీ అనుమానం రాకుండా ఓ ప్రైవేట్ వాహనంలో వెళ్లారు. పేపర్‌మిల్ గ్రామంలో ఇసుక నిల్వ చేస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నారు. టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జరిమానా కోసం టిప్పర్‌ను తహసీల్దార్‌కు అప్పగిస్తామని ఎస్సై చెప్పారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

మాక్లూర్, జూన్ 2: గతనెల 27న ఆత్మహత్యకు యత్నించిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు ఏఎస్సై గంగాధర్ తెలిపారు. ఏఎస్సై కథనం మేరకు.. మండలంలోని మానిక్‌బండార్ శివారులోని సుందరం అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ గుండారం సురేశ్ (43) ఆర్థిక సమస్యలతో జీవి తంపై విరక్తి చెంది గతనెల 27న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి భార్య గుండారం మానస ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

డిచ్‌పల్లి, జూన్ 2: జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామ శివారులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. అర్గుల్ గ్రామశివారులోని మైత్రి గార్డెన్ మందిరం వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి ఆర్మూర్ వైపునకు వేగంగా వెళుతున్న ఓ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

సంతానం లేదని ఒకరి ఆత్మహత్య

కోటగిరి, జూన్ 2: మండల కేంద్రానికి చెందిన పోమిడి గజేందర్(35) ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోమిడి గజేందర్‌కు వివాహమై ఎనిమిదేండ్లు గడుస్తున్నా సంతానం కాలేదు. దీంతో ఎనిమిది నెలల క్రితం అతడి భార్య పుట్టింటికి వెళ్లింది. భార్య తిరిగిరాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన గజేందర్ ఇంట్లో దూలానికి కేబుల్ వైర్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

కోటగిరి, జూన్ 2: కోటగిరి వ్యవసాయ సహకార సంఘంలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కూచి సిద్ధూ తెలిపారు. ఆదివారం ఆయన కోటగిరి మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావుతో కలిసి గోదాంలో ఎరువులను పరిశీలించారు. వానకాలం రైతులకు కావాల్సిన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వారి వెంట ఏఈవో గౌస్, ఆస్మాబేగం సిబ్బంది ఉన్నారు.

మేరు సంఘం మండల నూతన కార్యవర్గం

రుద్రూర్, జూన్ 2: రుద్రూర్ మండల మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కౌలాస్ గంగాధర్, ఉపాధ్యక్షులుగా ఎన్నువార్ ధర్మపురి నర్సింహులు,ఎన్నువార్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా రేణుగుంటవార్ సత్యనారాయణ, కోశాధికారిగా వెన్న శైలేందర్, సంయుక్త కార్యదర్శిగా తాళ్ల సచిన్‌కుమార్, మారుతి ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

ఖలీల్‌వాడి, జూన్ 2: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మరమ్మతుల నేపథ్యంలో సోమవారం తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ ఆదివారం ఒక ప్రకనటలో తెలిపారు. ముజాహిద్‌నగర్, మాలపల్లి, శాంతినగర్, హైమదీపుర కాలనీ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నగర ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రగతిశీల మహిళా పోరాటాలు నిర్మిద్దాం

సిరికొండ, జూన్ 2: ప్రగతిశీల మహిళా పోరాటాలు నిర్మిద్దామని, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుదామని, పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి అన్నారు. సూర్యాపేట్ జిల్లా కేంద్రంలోకొనసాగుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకు సిరికొండ మండలం నుంచి మహిళా బృందం తరలివెళ్లింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు పెరిగాయన్నారు. సమావేశంలో సత్యమ్మ, పిట్ల రమ, పుష్పలత, నాగమణి, నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల కళాశాలలో చేరండి

విద్యార్థినుల కుటుంబీకులతో మాట్లాడుతున్న అధ్యాపకులు

రెంజల్, జూన్ 2: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థినులు ప్రవేశాలు పొందాలని కోరుతూ అధ్యాపకులు ఆదివారం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఆసియా నాజం తెలిపారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో ఏర్పడిన ఖాళీలను నేరుగా భర్తీ చేసేందుకు ఇంటింటా అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. నీలా, కందకుర్తి, వీరన్నగుట్ట, గ్రామాల్లో విద్యార్థుల ఇండ్లకు తిరుగుతూ కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థినుల తల్లి దండ్రులకు వివరించినట్లు పేర్కొన్నారు.

నవీపేట మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు, పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. – నవీపేట, జూన్ 2